www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
ఆదివారం 30, జూన్ 2024 పేజీలు : 4



2లో

## పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మెటల్

# అర్హత ఉన్నా అందని జీరో బిల్

తప్పుల సవరణ కోసం ఎదురుచూపులు..!

2లో

ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని వేడుకోలు



కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే వారికి ఉచిత కరెంటు పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఈ స్కీమ్ ను అమలు చేసే క్రమంలో విద్యుత్ వినియోగదారుల వివరాలను సేకరించారు. పథకానికి కావాల్సిన ధ్రువపత్రాలను కూడా స్వీకరించారు. వీటిని ఆన్ లైన్ లో ఎంట్రీ చేశారు.ఆన్ లైన్ లో జరిగిన పొరపాట్ల వల్ల జీరో బిల్ పొందడానికి అర్హులైన కూడా వారికీ కరెంట్ బిల్ వస్తుంది . ఈ స్కీమ్ కోసం అనేక మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారు. చాలామందికి జీరో కరెంటు బిల్లు వర్తించినా%ౌ% వివిధ కారణాలతో కొందరు ఈ పథకానికి దూరమై ఆందోళనకు గురవుతున్నారు. కొన్ని తప్పిదాల సవరణకు ఏర్పాట్లు చేసినప్పటికీ చాలా మందికి సవరణలు జరుగడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ గ్రామానికి చెందిన దివ్య అనే మహిళకు రేషన్ కార్డు ఉంది. ప్రజాపాలన దరఖాస్తులో గృహజ్యోతి పథకంకోసం దరఖాస్తు చేశారు. కానీ పథకం వర్తించలేదు.

● రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ / (అక్షరం న్యూస్ )



## ఈ ఏడాది ఆరు రోడ్లకు సుమారు రూ.655 కోట్లు మంజూరు

రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**ఖమ్మం/ (అక్షరంన్యూస్):** గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులతో దగ్గర లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్లతో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఆయా వివరాలను శనివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు. కొత్తగూడెం పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు, ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోద ముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డిపిఆర్ తయారుచేసి పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ముఖ్యంగా ఆ రోజుల్లో విజయవాడ- జగదల్పూర్ జాతీయ రహదారి మంజూరు చేసినప్పుడు రుద్రపూర్ నుంచి పాల్వంచ ఊరు బయటికి తీసుకువెళ్లాలని

మిగతా2 లో..

## బిటిపిఎస్ విద్యుత్ అవుట్ పుట్ ట్రాన్స్ఫార్మర్లపై పిడుగు

- బిటిపిఎస్‌కు సుమారు 3కోట్ల నష్టం
- నిలిచిన సుమారు 270 మెగా వాట్ల విద్యుత్పత్తి
- నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ముమ్మర ప్రయత్నం చేస్తున్న ఫైర్ సిబ్బంది



**భద్రాద్రి జిల్లా /మణుగూరు/ అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలాల సరిహద్దులో నిర్మించిన భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం (బిటిపిఎస్) లో విద్యుత్ అవుట్ పుట్ ట్రాన్స్ఫార్మర్లు శనివారం రాత్రి పిడుగుపాటుకు గురయ్యాయి. విశ్వసనీయ సమాచారం మేరకు మణుగూరు లో శనివారం సాయంత్రం పడిన వర్షం కారణంగా భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ అవుట్ పుట్ ను ఇచ్చే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లపై పిడుగు పడటంతో భారీగా మంటలు ఎగిసి పడినట్లు సమాచారం. ట్రాన్స్ఫార్మర్లలో ఉండే ఆయిల్ కారణంగా మంటలు ఎగిసిపడడానికి కారణంగా అధికారులు గుర్తించారు. మంటలు సంభవించిన అనంతరం హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను

మిగతా2 లో..



## విధులపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు
- గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసినా, సేవించే వారిపై కూడా కేసులు నమోదు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి
- నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలు కానున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కేసుల నమోదు, విచారణ విషయంలో ఏవైనా

మిగతా2 లో..

# ఈ ఏడాది ఆరు రోడ్లకు సుమారు రూ.655 కోట్లు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచనతో ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రజల కోరిక మేరకు ఊర్లో నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నేడు ట్రాఫిక్ పెరగటంతో బైపాస్ రోడ్డు అడిగామన్నారు.

అను శెట్టిపల్లి నుంచి కొత్తగూడెం నుంచి తిరిగేసుకుని పాల్వంచ రోడ్డు కలుస్తుందన్నారు . అది మొత్తం 25 కిలోమీటర్లు. కొత్తగూడెం అనుసందంగా ఉన్న జాతీయ రహదారికి అన్ని రోడ్లు కలిసే విధంగా నిర్ణయించడం జరిగిందన్నారు . ఈ రోడ్డు రూ. 450 కోట్లతో ప్రతిపాదన పెట్టడం జరిగింది. రెండోది జాతీయ రహదారికి శాంక్షన్ వచ్చింది కాబట్టి రూ. 125 కోట్ల తో 7 కిలోమీటర్ల తో ఖమ్మం చూట్టూ రింగ్ రోడ్డు మాదిరిగా ఏర్పడుతుందన్నారు.

ఖమ్మం చూట్టూ వచ్చే రింగ్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ కాబట్టి ఎక్కడ బడితే అక్కడ రోడ్లు ఎక్కడానికి ఉండదు. నేషనల్ హైవే ఎగ్జిట్ ఇచ్చిన వాటి నుంచి రోడ్ ఎక్కాలి. ఖమ్మం నగరం చుట్టూ ఉన్న రహదారికి సర్వీస్ రోడ్ కావాలని కేంద్రానికి కోరడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు. మూడో ది భద్రాచలం టౌన్ లో ఉన్న కొత్త బ్రిడ్జి నుంచి ఊరు చివరి వరకు 7 కిలోమీటర్ల వరకు 6 లైన్ రహదారి విస్తరణ కోసం రూ. 50 కోట్ల తో మంజూరు చేశారు. జాతీయ రహదారిలో ఉన్న నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి రూ. 2.46 కోట్ల తో, పాల్వంచ దగ్గర బ్రిడ్జి రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం 20.22 కోట్ల తో అదేవిధంగా కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు రూ. 7 కోట్ల కు ప్రతిపాదన తయారు చేయడం జరిగింది. అది కూడా శాంక్షన్ ఇవ్వడం జరిగింది.

భద్రాచలం నుంచి ఏటూరు నాగారం గతంలో శాంక్షన్ ఇచ్చారు కానీ నెంబర్ ఇవ్వలేదు. గొదావరి వెంట బొగ్గు గనుల ఉన్నాయి కాబట్టి నేషనల్ హైవే అడిగాం. అది 93 కోట్లు. జగ్గయ్యపేట, తల్లాడ వైరా, కొత్తగూడెం రోడ్డు వస్తే నాలుగు లైన్లో రోడ్డు విస్తరణ పెండింగ్ లో ఉంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అది కూడా కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగింది. భద్రాచలం టు రాజమండ్రి జాతీయ రహదారి గతంలో ఇవ్వడం జరిగింది పోలవరం ముంపు ప్రాంతం కావడంతో అది పెండింగ్లో పెట్టారు దానిని దమ్మపేట నుంచి అశ్వరావుపేట కి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కొత్త గా ఖమ్మం నగరం సమీపంలోని నాయుడుపేట నుంచి రాపర్తి నగర్ వరకు రెండు బ్రిడ్జిలు అడుగుతున్నాము.

శ్రీ శ్రీ విగ్రహం దగ్గర ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఒక బ్రిడ్జి నిర్మాణం జరిగితే సిగ్నల్ ఫ్రీ ఉంటుంది కాబట్టి ఎవరికి ఇబ్బందులు ఉండదు. దీనికి రూ 80 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమం లో నగర మేయర్ పునుకొల్లు నిరజా, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. దుర్గాప్రసాద్, నేషనల్ హై వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తుగా తాగేసి చిందులు వేస్తున్నా, మందుబాబులు...

**- చీకటి పడితే మందుబాబులకు మకాం ప్రభుత్వ పాఠశాలలే...**
**- లోపం ప్రభుత్వ నిదా..? లేక అధికారులదా...**
**- ఆందోళనలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 29/అక్షరం న్యూస్:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ఆరంభం అయింది. అయితే ఈ సర్కార్ స్కూల్లో సవా లక్ష సమస్యలకు వేదికగా నిలిచాయి, పాలకులు పట్టించుకోరు, అధికారులు కనికరించరు.సరైన మౌలిక వసతులు ఉండవు, పాఠశాలలో తిష్ట వేసిన సమస్యలుతో విద్యార్థులు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. ఇదిలా ఉంటే మండలం పరిధిలోని గంధంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిత్యం ఎంతో భక్తిశ్రద్ధలతో విద్యాభ్యాసం జరుగుతుంటే కొంతమంది మందుబాబులు పాఠశాలను అడ్డాగా చేసుకొని, చిత్తుగా తాగేసి పాఠశాల ఆవరణను మొత్తం అపరిశుభ్రం చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో మందుబాబులు పాఠశాలకు వచ్చి మద్యం సేవించి సీసాలు, చెత్తను అక్కడే విడిచిపెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు ఉదయమే ఇలాంటివి వారికి ప్రత్యక్షం అవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా నిర్ఘంత పోయారు.విద్యార్థులు ప్రతిరోజు క్రీడలు ఆడుకునేందుకు నెలువైన పాఠశాల మైదానంలో ఉన్న తాగి పడేసిన ఖాళీ సీసాలు, సిగిరెట్ ముక్కలు, అంబర్,గుట్కాకవర్లు ప్రత్యక్షం అవడంతో భయాందోళనకు గురై ఆటలాడుకోవడానికి తీవ్రమైన అవస్థలు పడుతున్నారు. తాగి పడేసిన మద్యం సీసాలను అక్కడే



ముక్కలు ముక్కలుగా,పగులగొట్టి వేస్తుండటంతో పాఠశాలకి వస్తున్న విద్యార్థులు చదువుల తల్లి పాఠశాల పరిస్థితిని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నిలయమైన పాఠశాల అనే కనీస స్పృహ లేకుండా, పాఠశాలలో చిత్తుగా తాగుతూ, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్న, కొందరి మందుబాబుల హీనబుద్ధి, మాత్రం మారడం లేదు.. ఇదే విషయం తెలుసుకున్న, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, మందుబాబుల వికృతి చేష్టలు చూస్తుంటే తమ పిల్లల భవితవ్యం ఏమైపోతుందనే అభద్రతాభావం వారిలో మెండుకుంది,ఇలాంటి వారి వల్ల బుద్ధిగా చదువుకునే విద్యార్థిని విద్యార్థులు కూడా చెడు వ్యసనాలకు అలవాటు అయ్యే ప్రమాదం ఉందని తమ పిల్లలను ఇలాంటి ప్రతికూల పరిస్థితులు ఉన్న పాఠశాలలకు పంపాలా లేదా అనే సందిగ్ధఅవస్థలో పడ్డారు. అంతగా తాగాలనుకుంటే మందు బాధితుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైన్ షాపులలో తాగాలి లేదా,మద్యం దుకాణాలకు అనుబంధంగా మద్యం సేవించేందుకు ఏర్పాటుచేసిన షెడ్లలో తాగాలి తప్ప ఇలాంటివి



ఎందుకు చేస్తున్నారని వారు మండిపడ్డారు. గతంలో మందుబాబులకు ప్రత్యేకంగా షెడ్లు ఉండేవి. మందుబాబులు దుకాణాల్లో కొనుగోలు చేసుకుని పక్కన ఉన్న షెడ్లలో మద్యం సేవించేవారు. ప్రస్తుతం దుకాణాల్లో మద్యం సేవించేందుకు ఎటువంటి సదుపాయం లేదు. దీంతో సాయంత్రమైతే చాలు మండల కేంద్రానికి చెందిన మందుబాబులు మద్యం కొనుగోలు చేసుకుని ప్రభుత్వ పాఠశాల వద్దకు వస్తూ. మద్యం సేవించి సీసాలు, కంపుగొట్టే ప్లాస్టిక్ కవర్ల వ్యర్థాలను పాఠశాల ఆవరణంలోనే వదిలేసి వెళ్లిపోతున్నారు. కొంత మంది ఆకతాయిలు సీసాలను పగులగొట్టేస్తున్నారు. మరికొంత మంది మద్యం మత్తులో మందుబాబులు పాఠశాల గదులలోని కిటికీలను తలుపులను పలగొడుతూ తీవ్ర నష్టం కలిగిస్తున్నారు. నిత్యం ఇదే తంతుగా కొనసాగిస్తూ పాఠశాలలో మద్యం సేవిస్తున్న మందు బాబులా ఆట కట్టించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుబాబులను నియంత్రించేందుకు పోలీసులు గట్టి నిఘా వేసి పాఠశాలలో మద్యం సేవిస్తున్న మందుబాబులపై కఠిన చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలా గలీజుగా చేస్తున్న మందుబాబులకు తగిన బుద్ధి చెప్పాలని పోలీసు శాఖ వారిని ప్రాధేయ పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

## అర్హత ఉన్నా అందని 'జీరో బిల్'

(మొదటి పేజీ తరువాయి)

మండల పరిషత్ కార్యాలయంలో సవరణ కోసం వెళితే ప్రజాపాలన దరఖాస్తులో నమోదు కాలేదు (నాట్ అప్లయిడ్) అని చూపిస్తోందని వాపోయారు. ఇటువంటి వారు జిల్లాలో అనేక మంది ఉన్నారు. కేవలం ఇతర సవరణలు జరుగుతుండగా.. నాట్ అప్లయిడ్ అని చూపించే వారి పరిస్థితిపై ఆదేశాలు రాలేదని మండల పరిషత్, విద్యుత్తు సంస్థ అధికారులు పేర్కొంటున్నారు.

**ఫలితం శూన్యం..**

లబ్దిదారులు ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయినా%౯% తమ చేతుల్లో ఏం లేదని చెబుతున్నారు. ప్రజాపాలన పోర్టల్లో తమకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వలేదంటున్నారు. కొత్తగా మీటర్ తీసుకున్న పేదలకు కూడా స్కీమ్ అందడం లేదు. ప్రజాపాలన దరఖాస్తు సమయంలో మీటర్ నంబర్ రాయనందున ఇప్పుడేమీ చేయలేమని చెబుతున్నారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిరంతరం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ప్రజాపాలన పోర్టల్ లో ఎడిట్ ఆప్షన్ ఇస్తే.. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టొచ్చునని అధికారులు చెబుతున్నారు. వెంటనే ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు

## విధులపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని ఆదేశించారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిటిపిఎస్ విద్యుత్ అవుట్ పుట్ ట్రాన్స్ఫార్మర్లపై పిడుగు

(మొదటి పేజీ తరువాయి)



అదుపు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇక ట్రాన్స్ఫార్మల్లాలో మంటల వల్ల సుమారు 3కోట్ల మేర బిటిపిఎస్ కు నష్టం వాటిల్లే అంచనా ఉందని ,బిటిపిఎస్ విద్యుత్ ఉత్పాదనలో 270మెగా వాట్ల విద్యుత్పత్తి కి అంతరాయం ఏర్పడిందని విశ్వసనీయ సమాచారం.

# పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం/ తల్లాడం(అక్షరంన్యూస్):**

జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ మాట్లాడుతూ, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ 0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని ఆయన అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో సానిటేషన్ పనులకు ప్రజలు సహకరించాలి

**- కమిషనర్ బీ.శరత్‌చంద్ర**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 29/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో చేపడుతున్న సానిటేషన్ పనులకు ప్రజలు సహకరించాలని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. శనివారం కార్పోరేషన్‌లోని 20, 21, 22 వ డివిజన్లలో తడి పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రతకు మనమే చొరవ చూపాలన్నారు. తడి పొడి చెత్తగా వేరు చేసి ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. వంద శాతం చెత్తను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు సుభాష్, నవీన్, రాము, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి జూన్ 29 అక్షరం న్యూస్ ప్రతినిధి:** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప బ్లాక్ 33 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రీస్తు సంఘం చర్చ్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం పాస్టర్ వందన్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆ ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ వందన్ కుమార్, మెషిక్, మూర్తి, చిట్టిబాబు, సతీష్, జమ్మయ్య, మహేష్, జయమ్మ, రాజు, రామకృష్ణ, రాజు, ఆనంద్, శ్రీరాములు, ధీరజ్, సందీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం మాయం చేసిన రైస్ మిల్లుల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్**



**మహబూబాబాద్/కేసముద్రం/జూన్ 29/అక్షరం న్యూస్:** సీఎంఆర్ ధాన్యాన్ని మాయం చేసిన రైస్ మిల్లుల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు...రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని పౌర సరఫరాల సంస్థ సీజన్లో ప్రతి సంవత్సరం మిల్లర్లకు అప్పగిస్తుందన్నారు.మిల్లర్లు ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి మర ఆడించి ప్రభుత్వానికి బియ్యాన్ని అప్పగించాలి కానీ గడువు దాటిన కూడా మిల్లర్లు సకాలంలో అందించకపోతే మరో సంవత్సరం ఆ మిల్లుకు ధాన్యాన్ని ఇవ్వకూడదని నిబంధన ఉన్న కొంతమంది అధికారులు ఆయా మిల్లులకు ధాన్యాన్ని కేటాయించారన్నారు.దీన్నే అదనుగా చూసుకొని కొంతమంది మిల్లర్లు వేల టన్నుల ధాన్యాన్ని మాయం చేసి కోట్లాది రూపాయలను అధికారుల అండదండలతో అక్రమంగా దోచుకున్నారని విమర్శించారు.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా తక్షణమే సీఎంఆర్ ధాన్యాన్ని మాయం చేసిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# 25 కోట్లతో రోడ్డు మంజూరుకు హర్షం.. ఎమ్మెల్యేకు పాలాభిషేకం



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 29(అక్షరం న్యూస్):** పోత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు 25 కోట్లతో రోడ్డు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పొత్కపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొని రోడ్డు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఓదెల మండల ముద్దుబిడ్డ ఓదెల మండలం అంటేనే విజ్జన్న పుట్టిన ఊరు అని పొత్కపల్లి గ్రామానికి సెంట్రల్ లైటింగ్ తో ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడం కోసం ఎమ్మెల్యే విజ్జన్న కృషి చేస్తున్నాడని పొత్కపెల్లి గ్రామానికి చుట్టూ గ్రామాల ప్రజలకు రైతులకు అనుసంధానంగా రైతుకు ఎరువుల కానుండి మొదలుపెడితే గ్రామాల ప్రజలకు నిత్యవసర వస్తువులను తీసుకోవడం కోసం పొత్కపల్లి గ్రామానికి ప్రజలకు ఎంతో అనుసంధానంగా ఉందని అందుకోసమే గ్రామాన్ని ఒక మినీ మోడల్ సిటీగా గ్రామంలో ఒక ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని అదే విధంగా ఎన్నో ఏళ్ల నుండి గుంతల మయంగా మారిన పొత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు సిఆర్ఎఫ్ నిధుల నుండి దాదాపు 25 కోట్ల వ్యయంతో డబల్ రోడ్డు నిర్మాణానికి ఎనలేని కృషి చేసి మంజూరు చేయించిన ప్రియతమ నాయకులు చింతకుంట విజయ రమణారావుకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందించే విధంగా ప్రతి కార్యకర్త ముందుండి నడిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయములోనే ప్రతి పేదవాడికి న్యాయం జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యేకు అదే విధంగా నాతోటి కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు నాయకుడు అంటే సహాయం చేసి చేతి అందించే వాడై ఉండాలి తప్ప చేతిలో ఉన్న ధనాన్ని గుంజుకునేవాడు కాకూడదని అన్నారు అదేవిధంగా జులై 15 నుండి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకతాటిపై చేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే విజయ రమణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు విజ్జన్న ఎమ్మెల్యే కాగానే ప్రతి గ్రామానికి 5 నుండి 15 లక్షల సిసి రోడ్ల నిర్మాణం చేసుకోవడం జరిగిందని అదేవిధంగా అదేవిధంగా ప్రతి గ్రామం నుండి ఇంకో గ్రామం వరకు ప్రతి రోడ్డును మంజూరు చేసుకొని అభివృద్ధి చేసుకునే దిశకు ఎంతో కృషి చేస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మండలం తరపున కాకుండా మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు . సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గెలిచిన తర్వాత పొత్కపల్లిగ్రామానికి 40 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా రైతులు పండించిన వరి ధాన్యానికి ఒక్క కిలో కటింగ్ లేకుండా చూసిన ఎమ్మెల్యే విజయరమణారావుకు మా సొసైటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు ఆశీస్సులతో ఓదెల మండలం ఒక మోడల్ మండలం గా తీర్చిదిద్దుతామని అన్నారు అదేవిధంగా రైతులకు రుణమాఫీ చేసినందుకు మా సొసైటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ అంబాల కొమురయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా ఎమ్మెల్యే విజయ రమణారావు తోటి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని పేదల పక్షాన నిలబడి పోరాడే వ్యక్తి ఎమ్మెల్యే విజయరమణారావు అని అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికంగా పొత్కపల్లి గ్రామానికి మానేరు నది నుండి త్రాగునీరు అందించడం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు .విజయ రమణారావు అంటేనే అభివృద్ధి అభివృద్ధి అంటేనే విజయ రమణారావు అని హర్షం వ్యక్తం చేశారు రోడ్డు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య పాల్గొన్నారు .

# ఓదెల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం







**ఓదెల/పెద్దపల్లి జూన్ 29 (అక్షరం న్యూస్):** ఓదెల మండల కేంద్రం లో నీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ భవనంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం స్థానిక తాసిల్దార్ బి యాకన్న ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారుఈ సందర్భంగా తాసిల్దార్ యాకన్న మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సోదరి భావం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రెండు గ్లాసుల పద్ధతిని నివారించడం ఎస్సీలను దేవాలయంలోనికి ప్రవేశించడం అదేవిధంగా అంటరానితనం నిర్మూలించడంతో పాటు విందులకు వినోదాల తారతమ్యాలు లేకుండా నిర్వహించుకోవడం కోసం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు చివరి వారం దళితవాడలో సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టి నిధులు సరియైన లబ్దిదారులకు అందుతున్నా లేదా అనేది తెలుసుకోవడం కోసమే దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా అందరికీ సమానత్వం కలిగించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా బాల కార్మికుల నియంత్రణ అరికట్టాలని సూచించారు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీ ఓ భాస్కర్ ఏఎస్ఐ సుధాకర్ మండల ఆర్ ఐ మహేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొంద్రా లక్ష్మణ్ రాచర్ల ఓదెలు రేగుల సదానందం రాచర్ల రాజేశం రమేష్ ప్రభాకర్ తో పాటు మహిళలు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు అడ్డుకున్నందుకే తనపై తప్పుడు కేసులు

**- వల్లభనేని అనిల్**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 29/ అక్షరం న్యూస్ :** చిత్రపురి హౌసింగ్ సొసైటీ కాలనీలో అక్రమ రిజిస్ట్రేషన్లు అడ్డుకున్నందుకే తనపై తప్పుడు కేసులు బనాయించారని చిత్రపురి కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ వ్యాఖ్యానించారు. తనపై కేసులు పెట్టి జైలుకు పంపారని, ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్నానని వివరించారు. ఈ మేరకు శనివారం సొసైటీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1994 లో నటుడు ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి సినీ కార్మికుల శ్రేయస్సు కొరకు 67 ఎకరాల 16 గుంటల స్థలం కేటాయించారని గుర్తు చేశారు. అందులో ఇప్పటివరకు 4600 సభ్యులకు రిఫెండం ఇచ్చామన్నారు. తనపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై కేసులు బనాయించి జైలుకు పంపించారని, దీంతో సినీ కార్మికుల గృహ నిర్మాణాలు నిలిచిపోయాయని మిగతా సినీ కార్మికులకు ఆటంకం ఏర్పడుతుందని, వారి శ్రేయస్సు కొరకు ఇంతటికైనా సిద్ధమని తెలిపారు. త్వరలో జనరల్ బాడీ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, జనరల్ బాడీ మీటింగ్ సమావేశం ఏర్పాటు చేస్తానని తనపై అభియోగాలు చేసిన వారు ఎవరైనా అక్కడ సమాధానం చెబుతానని వివరించారు. అధ్యక్ష పదవి కోసం నాపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, ఇది సమంజసం కాదన్నారు. సినీ కార్మికుల శ్రేయస్సు కోసం అవసరమైతే అధ్యక్ష పదవికి కూడా రాజీనామా చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మనం లేకపోయినా మన కళ్ళు ఈ ప్రపంచాన్ని చూడాలి అంటే | నేత్రదానం చేయండి

**- బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి**



**జ్యోతి నగర్ జూన్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఇటీవల మరణించిన చింతం రాజమ్మ కళ్ళను దానం చేసిన కుటుంబ సభ్యులను ఓదార్చి, సమాజానికి ఉపయోగపడే గొప్ప పని చేసినందుకు ప్రత్యేకమైన అభినందనలు అని బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి అన్నారు. శనివారం సాలపల్లి లోని రాజమ్మ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా కనుల సంధ్యారాణి మాట్లాడుతూ చింతం రాజమ్మ మరణం తర్వాత కుటుంబ సభ్యులు అంత బాధలో కూడా వెంటనే సదా శివ ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వడం వల్లన రాజమ్మ నేత్రాలు మరో వ్యక్తి రంగుల ప్రపంచం చూడడానికి సహాయపడింది. మనిషి పోయాక అవయవాలు మట్టిలో కలిసిపోయే బదులు ఇంకొకరికి పరిపూర్ణ జీవితాన్ని ప్రసాదించేలా చేయడం అనేది చాలా గొప్ప కార్యం. చింతమ్ రాజమ్మ ని స్ఫూర్తిగా తీసుకొని మనలో ప్రతి ఒక్కరం అవయవ దానానికి ముందడుగు వేస్తే ఎన్నో జీవితాలను కాపాడిన వాళ్ళము అవుతాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిడుగు కృష్ణ , రాజ్ కుమార్ , మామిడి వీరేశం, మీస అనిత, మీస హరీష్, రఘు, బాలు, లింగమూర్తి, చంద్రశేఖర్, సురేష్, నారాయణ, కుటుంబ సభ్యులు చింతం రవీందర్, సరస్వతి, భాగ్య, సునీత, రసజ్ఞ పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన టిఆర్.వీకే.ఎస్ నాయకులు



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.29/ అక్షరం న్యూస్:** పదవి విరమణ అనంతరం శేష జీవితం సుఖ,సంతోషాలతో ఆయు , ఆరోగ్యాలతో ఉండాలని టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,జెన్కో సెక్రటరీ చారుగుండ్ల రమేష్ ఆకాంక్షించారు. శనివారం కెటిపిఎస్7వ దశ నందు టిఆర్.వీకే.ఎస్ 7వ దశ సభ్యులు ఎం.లింగరావు ,ఎఫ్. ఎం.4 వై.వెంకటేశ్వర్లు, ఎస్.సంజీవ్ ,1104 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్ ల పదవి విరమణ కార్యక్రమంలో టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,జెన్కో సెక్రటరీ చారుగుండ్ల రమేష్ పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచనాల రాంబాబు, రాసురి శ్రీనివాస్, కెటిపిఎస్ 7 వ దశ రీజినల్. అధ్యక్ష కార్యదర్సులు తోట కోటేశ్వరరావు , ముత్యాల రాంబాబు, రీజనల్ ట్రెజరర్ అచ్చ కోటి లింగం ,జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు, జెన్కో అసిస్టెంట్ సెక్రెటరీస్ జి. వెంకట రత్నం ,ఎం.డి అమీన్ ,ఎస్. పరమేష్ , ఎస్.కె. మల్సూర్ , కెటిపిఎస్ 7వ దశ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారం దాసు వెంకటేశ్వర్లు, కెటిపిఎస్ 7వ దశ రీజినల్ నాయకులు డి. ప్రభాకర్ ,ఖదీర్ , దుంపటి శ్రీను, సంజీవ్ , కెటిపిఎస్ 5,6 దశల రీజనల్ నాయకులు జాన్ వెస్లీ ,ఆర్టిజన్ నాయకులు పోతురాజు, అనిగంటి కృష్ణ, ప్రవీణ్, రాజశేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సొంత ఖర్చులతో తీర్థ యాత్రకు పంపిన డిప్యూటీ మేయర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 29/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న కార్మికులకు అండదండగా ఉంటానని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదర్‌షాకోట్ గ్రామంలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులను సొంత ఖర్చుతో తీర్థ యాత్రకు పంపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ బస్సును ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం రోడ్లపై తమ ప్రాణాలకు తెగించి పనులు చేస్తారన్నారు. వారి కోసం తమ వంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టానన్నారు. కార్పోరేషన్‌లో ప్రజలకు అండగా ఉంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టింకు రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే



**మద్నూర్ / జూన్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల బి. ఆర్. ఎస్. పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ గృహ ప్రవేశానికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. శనివారం రోజున మెనూర్ గ్రామంలో గోవింద్ గృహ ప్రవేశం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే షిండే తో పాటు ఉమ్మడి మండలాల నాయకులు గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. గృహ ప్రవేశ కార్యక్రమానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే షిండే కు గోవింద్ కుటుంబ సభ్యులు శాలువా తో ఆదరించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే షిండే తో పాటు జుక్కల్ నియోజక వర్గం ఆయా మండలాల బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జూన్ 29:** వరంగల్, హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పరిశీలనకు వచ్చిన తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు